ప్రజాశక్తి
శనివారం 16 ఆగస్టు 2025 8 పేజీలు


గుంటూరు


పల్నాడు

హామీలను నిలబెట్టుకుంటున్నాం

- స్వాతంత్ర్య పోరాట ఘట్టాలపై మంగళగిరిలో మ్యూజియం
- గుంటూరులో స్వాతంత్ర్య దినోత్సవంలో మంత్రి లోకేష్
- పి4 అమలు ప్రణాళికకూ యూనిట్ల ఏర్పాటు
- పల్నాడు పంద్రాగస్టు వేడుకల్లో మంత్రి మనోహర్


జెండావిష్కరణ అనంతరం వందనం చేస్తున్న మంత్రి లోకేష్



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెలబెట్టుకుంటున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు, ఆనాటి ఘట్టాలను గుర్తు చేస్తూ మంగళగిరిలో ఒక మ్యూజియంను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. పేదలను పేదరికం నుండి బయటకు తీసుకురావడమే నిజమైన స్వాతంత్ర్యమని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో కూటమి యువత పనిచేయాలన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, కన్నెగంటి హనుమంతు, పర్వతనేని వీరయ్య చౌదరి, తమనంపల్లి అమతరావు వంటి ఎంతోమంది దేశభక్తులు పోరాడారని చెప్పారు. ఒక వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ రానున్న ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఆర్సెలర్ మిట్టల్, ఎఎన్ఎస్ఆర్, సత్వ వంటి బడా కంపెనీలను రాష్ట్రానికి రప్పించామన్నారు. విద్యా వ్యవస్థలో ఏడాదిగా 2లో


జెండావిష్కరణ చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట కలెక్టరేట్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో జెండాను రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహార వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. గౌరవ వందనం స్వీకరించారు. ప్రత్యేకంగా ఆహ్వానించిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. 15 శాతం అభివృద్ధికి జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయిల్లో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి అమలు చేసేందుకు యాక్షన్ ప్లాన్ యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు. పి4 కార్యక్రమం ద్వారా ఇప్పటివరకూ 52,000 మంది మార్గదర్శకులను ఎంపిక చేశామన్నారు. పీఎం కిసాన్ ద్వారా 2,40,530 మంది రైతు కుటుంబాల ఖాతాల్లో రూ.161.04 కోట్ల నిధులు జమ చేశామన్నారు. ప్రకృతి వ్యవసాయం, ఉద్యాన రైతులకు రూ.14.06 కోట్ల రాయితీకి కేటాయించామన్నారు. మిర్చి సాగులో ఆధునిక పద్ధతుల అభివృద్ధి కోసం నకరికల్లులో సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. నరసరావుపేట, చిలకలూరిపేటలో రైతు బజార్ల నిర్మాణం, 10 వేల ఎకరాలలో బిందు సేద్యం ప్రణాళిక, 700 గోకులం షెడ్ల నిర్మాణం, 50 శాతం రాయితీతో రూ.కోటి విలువ గల 23 జీవాల పెంపకం కేంద్రాల ఏర్పాటు, చంద్రన్న సంచార పశు సేవా కేంద్రం పథకం ద్వారా పశువులకు ఇంటి వద్దనే చికిత్స అందించేందుకు 14 వాహనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. సహకార శాఖ ద్వారా 50 మల్టీ పర్పస్ గోడౌన్ల నిర్మాణం పూర్తి చేశామని బ్యాంకుల ద్వారా రూ 5028 కోట్ల వ్యవసాయ రుణాలు, 1027 ఎంఎస్ఎంఈ రుణాల మంజూరు చేశామని తెలిపారు. వరికపుడిశెల ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణాలకు రూ 340.26 కోట్లు మంజూరయ్యాయన్నారు. బొల్లాపల్లిలో 70 ఎకరాలు, మాచర్లలో 20 ఎకరాల్లో ఎంఎస్ఎంఇ పార్కుల నిర్మాణ పనులు 2లో


మహిళలతో కలిసి బస్సులో ప్రయాణిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

ఉచిత ప్రయాణానికి రైట్‌రైట్

ప్రారంభించిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీల, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మహిళలకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణానికి ఉద్దేశించిన స్త్రీశక్తి పథకాన్ని గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని అన్ని డిపోల్లో శుక్రవారం సాయంత్రం ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు 2లో


నీట మునిగిన పొలాలను పరిశీలిస్తున్న నాయకులు

విన్నవించినా పట్టించుకోనందునే నష్టం

ముంపుబారిన పొలాలను పరిశీలించిన రైతు సంఘం, సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఇటీవల వర్షాలకు చెరువులను తలపిస్తున్న పొలాలను రైతు సంఘం సిపిఎం నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు పాశం రామారావు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలోనే 70 వేల ఎకరాల్లో వరి ముంపుబారిన పడిందని, రైతుల్ని సత్వరం ఆదుకోవాలని కోరారు. రెండవ సారి వెదబెట్టిన 2లో


వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు.. వెనక ముసుగుల్లో పట్టుబడ్డ నిందితులు

గంజాయి ముఠా అరెస్టు

గంజాయి, బంగారం స్వాధీనం - 3లో

దొడ్లేరులో పల్నాడు కలెక్టర్, ఎస్పీ పరిశీలన

సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులు, సిబ్బందికి ఆదేశం - 4 లో

యువత గొప్ప పౌరులుగా ఎదగాలి

పలు చోట్ల జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే నశీర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో యువత గొప్ప పౌరులుగా ఎదగాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఎగరవేశారు. నగరంలోని తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయం, మాయాబజార్ సెంటర్, బేరింగ్ అసోసియేషన్, ట్యాక్సీ స్టాండ్ అసోసియేషన్, ఇంజనీరింగ్ వర్కర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రైమ్ ఆస్పత్రిలో...

స్థానిక నాజ్ సెంటర్ ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏపీఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్ పాల్గొన్ని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ డాక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక అతిథిగా చల్లా నాగమల్లేశ్వరి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు ఎర్రకోటలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్స వం వేడుకల్లో తుమ్మల పాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ చల్ల నాగ మల్లేశ్వరి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఆమెకు ఎర్రకోట లో ఆహ్వానానికి ప్రత్యేకంగా గ్రామ పంచాయతీలో బహిరంగ మల విసర్జన లేకుండా పరిశుభ్రత సంస్కృతి పెంపొందించరూ. హర్ ఘర్ జల్ పథకం అమలు చేయడం వీటితో పాటు చెత్త సంపద కేంద్రాల వద్ద వ్యర్థాల ప్రాసెసింగ్ తో పాటు ప్రజలకు అవగాహన ప్రచారాలు, చేయడం ద్వారా ప్రజలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గుంటూరు జిల్లా ఉత్తమ పద్ధతులకు సుప్రీంగా పారిశుధ్యంలో మోడల్ విలేజ్‌గా పంచాయతీ గుర్తిం పు పొంది దన్నారు. ఇదంతా ఒక మహిళ సర్పంచ్ సాధికారత ద్వారానే జరిగింది అని మహిళలు నాయకత్వం వహించడం వలన అట్టడుగు పాలన వృద్ధి చెందుతుంది అని నిరూపిత మైంది. దీనిని గుర్తించిన ప్రభుత్వం మహిళా సర్పంచ్ గ్రామం పై పెట్టిన శ్రద్ధ గ్రామంలో జరిగిన మార్పులకు గానీ ఆమెని 79వ జాతీయ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు ప్రత్యేక అతిథి ఆహ్వానించి ఆమెను సత్కరించి మెమోంటోలు అందజేశారు.

సిఐటియు అంబులెన్స్ డ్రైవర్స్ యూనియన్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక అమరావతి రోడ్డులోని జ్వరాల ఆసుపత్రి వద్ద సిఐటియు అనుబంధ గుంటూరు జిల్లా అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.శివాజీ, సిఐటియు జెండాను ఏఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర నాయకులు టివిజి రవిశంకర్, గుంటూరు జిల్లా అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ బోర్డును జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు షేక్.మస్తాన్‌వలి ఆవిష్కరించారు. శివాజీ మాట్లాడుతూ ఏఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ దేశవ్యాప్తంగా రవాణా కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తుందని, సిఐటియు అనుబంధంగా యూనియన్ ఏర్పాటు చేసుకున్న అంబులెన్స్ డ్రైవర్లను ఈ సందర్భంగా అభినందించారు. ఆటోలు, అంబులెన్స్, ఇతర రవాణా కార్మికులకు ప్రభుత్వమే పార్కింగ్, వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేయాల్సి ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి సౌకర్యాలు కల్పించట్లేదన్నారు. పెట్రోలు, డీజిల్ రేట్లు పెంచి భారాలు మోపిందన్నారు. అలాగే భారతీయ న్యాయ సంహిత పేరుతో చిన్నచిన్న పొరపాట్లకు కూడా డ్రైవర్లకు పెద్ద శిక్షలు విధించే విధంగా కొత్త చట్టాలను చేసిందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా రవాణా కార్మికులు పెద్ద ఎత్తున పోరాడాలన్నారు. టి.వి.జి.రవిశంకర్ మాట్లాడుతూ అంబులెన్స్ డ్రైవర్లు అందరూ కలిసి ఐక్యంగా యూనియన్ ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ అంబులెన్స్ డ్రైవర్లకు ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా సిఐటియు అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గుంటూరు నగర ఆటోడ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.శంకర్రావు, సిఐటియు గుంటూరు నగర తూర్పు, పశ్చిమ ప్రధాన కార్యదర్శులు కె. శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, నాయకులు షేక్.ఖాసీంవలి, ఎ.నికల్సన్, షేక్ ఖాసింషహీద్ తదితరులు పాల్గొన్నారు.

70వేల ఎకరాల్లో వరి పంటకు నష్టం

రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - మంగళగిరి

ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన నష్టపోయిన వరి పంట రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. శుక్రవారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇటీవల నెల రోజుల్లో కురవాల్సి వర్షం ఒక రాత్రి కురిసిందని, దీంతో జిల్లాలోవరి పంట పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,25,000 ఎకరాలలో వరి పంట నష్టపోతే, ఒక్క గుంటూరు జిల్లాలోనే 70 వేల ఎకరం వరి పంట రైతులు నష్టపోయినట్లుగా తెలిపారు. మొదటి విడత వేసినప్పుడు వర్షాలు లేక ఎండిపోయాయని అన్నారు. దానికి పెట్టుబడి పదివేల రూపాయలు రైతులు పెట్టారని అన్నారు. మరల రెండోసారి వరి పంట వేయడం జరిగిందని అన్నారు. ఈసారి వర్షాలు ఎక్కువ అవడం వలన నష్టపోవడం జరిగిందని అన్నారు. దీనికి అంతటికి కారణం ప్రభుత్వమేనని అన్నారు. గుంటూరు ఛానల్, కొండవీటి వాగు కాలువలను రెండు వైపులా వెడల్పు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది అని అన్నారు. కట్టలను పటిష్టం చేయలేదని అన్నారు. గతంలో వీటిపై సిపిఎం నాయకులు ప్రభుత్వం దఅష్టికి తీసుకుపోవడం జరిగిందని అన్నారు. ఆయన ప్పటికీ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసు కోక పోవడం వలన వర్షాలు ఎక్కువ పడ్డప్పుడల్లా ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రాజధాని ప్రాంతంలో కూడా రైతులు పంటల మునిగి తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వెంటనే నష్టపోయిన వరి పంట రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, కాలువ దగ్గర కట్టలు పటిష్టంగా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు జె.వి. రాఘవులు మాట్లాడుతూ మంగళగిరి పరిసర ప్రాంతాలు భారీ వర్షాలు పడినప్పుడు ఇళ్లు మునిగిపోవడానికి కారణం డ్రైనేజీలో ఉన్న షిల్టు ఎప్పటికప్పుడు తీయకపోవడంమే నన్నారు. వర్షపు నీరు అతా రోడ్లపై వచ్చి ఇళ్లల్లోకి వెళుతున్నాయని అన్నారు. మగ్గాల గుంటల్లోకి నీళ్లు రావడంతో చేనేత



మాట్లాడుతున్న పాశం రామారావు

కార్మికులు నష్టపోతున్నారని చెప్పారు. వారిని వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వి.వి.జవహర్‌లాల్ మాట్లాడుతూ లోతట్టు ప్రజల జీవన విధానం అస్తవ్యస్తంగా మారిందని వారిని వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నీరు నిల్వ ఉండటం వలన దోమల పెరిగి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని మెడికల్ క్యాంపులు పెట్టాలని కోరారు. పట్నంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తామని స్థానిక ఎమ్మెల్యే మంత్రి నారా లోకేష్ చెబుతున్నారు గాని పనులు మాత్రం ప్రారంభించడం లేదని విమర్శించారు. వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు ఎస్.ఎస్. చెంగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.కమలాకర్, ఎం. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

హామీలను నిలబెట్టుకుంటున్నాం

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు జిల్లా

సమూల మార్పులు తెచ్చామని, రాజకీయాలకు అతీతంగా విద్యా వ్యవస్థ ఉండాలని అన్నారు. గతంలో 1200 మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఉంటే ఇప్పుడు 9600 మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు చేసామన్నారు. ప్రతి ఏటా రెండు సార్లు పేరేంట్స్ సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏడాది కాలంలో గుంటూరు జిల్లాలో జరిగిన అభివృద్ధిని వివరించారు. కలెక్టర్ నాగలక్ష్మి, డిఐజి సర్వశ్రేష్టి త్రిపాఠి, ఎస్పీ సతీష్ కుమార్, ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, తెనాలి శ్రావణ్ కుమార్, బి.రామాంజనేయులు, దూళిపాళ్ల నరేంద్ర, మేయరు కోవెలమూడి రవీంద్ర, జాయింట్ ఎ.భార్గవతేజ, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చెర్మన్ మన్నవ మోహనకృష్ణ, పారిశ్రామికాభివద్ధి చైర్మన్ డేగల ప్రభాకర్, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు పాల్గొన్నారు.

శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు

అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ప్రగతిని చాటిచెప్పేలా వివిధ శాఖలు శకటాలను ప్రదర్శించాయి. మొదటి స్థానం జిల్లా విద్యాశాఖ మరియు సమగ్ర శిక్షా, ద్వితీయ స్థానం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు, తృతీయ స్థానం గుంటూరు నగరపాలక సంస్థ సాధించాయి. విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆలరించాయి. ఎస్ఎస్ఎన్ ప్రభుత్వ పాఠశాల, పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల, నటరాజ అకాడమి, శ్లోకా ఫౌండేషన్, శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్ విద్యార్థులు దేశభక్తి ప్రబోధ గీతాలకు అనుగుణంగా చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ప్రథమ స్థానం శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్, ద్వితీయ స్థానం ఎస్ఎస్ఎన్ ప్రభుత్వ పాఠశాల, తృతీయ స్థానం పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల, నాల్గవ స్థానం నటరాజ అకాడమి, శ్లోకా ఫౌండేషన్ విద్యార్థులు దక్కించుకున్నారు. విజేతలకు మంత్రి లోకేష్ జ్ఞాపికలు అందించారు. రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావును, యువికా అవార్డుల సాధించిన విద్యార్థులు సందు పవన్ దుర్గా, లావణ్య, వి.సోమశేఖర్‌ను సన్మానించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు మెడల్స్, జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలను ప్రదానం చేశారు. యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల సతీమణులు చిట్టిమాడుగుల నవీన, దొండపాటి అన్నపూర్ణలను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ సత్కరించారు.

పల్నాడుజిల్లా

ప్రారంభమాయ్యాయని, 8 వేల మందికి ఉపాధి అవకాశాలు దక్కుతాయని చెప్పారు. నరసరావుపేట మండలం కేశానుపల్లి గ్రామ పరిధిలో ఆటోనగర్ ఏర్పాటుకు 12 ఎకరాలు, పెదకూరపాడు మండలం గారపాడు ఆటోనగర్ ఏర్పాటుకు 12 ఎకరాల మంజూరు చేశామన్నారు. 623 ప్రభుత్వ పాఠశాలల్లో రూ 126 కోట్ల వ్యయంతో మన బడి మన భవిష్యత్తు పనులు పూర్తి చేశామన్నారు. 896 పాఠశాలల్లో అదనపు తరగతులతో మౌలిక వసతుల కల్పనకు రూ 164 కోట్లతో పనులు ప్రారంభమయ్యాయన్నారు. శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. 61 మంది జిల్లా స్థాయి అధికారులు,111 మంది రెవెన్యూ అధికారులు,47 మంది పోలీస్, 6 మున్సిపల్ అధికారులు, 357 మంది ఉద్యోగులు, ఎన్జీవోస్ 16 మొత్తం 598 మందికి ప్రశంసా పత్రాలు అందించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో మురళి, జిల్లా స్థాయి అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఉచిత ప్రయాణానికి రైట్‌రైట్

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. బస్సులకు పచ్చజెండా ఊపి ఉచిత ప్రయాణానికి ఉద్దేశించిన జీరో ఫేర్ టిక్కెట్లను మహిళలకు అందించారు. తెనాలిలో మంత్రి నాదెండ్ల మనోహర్, గుంటూరు ఆర్‌టిసి బస్టాండ్‌లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నశీర్ అహ్మద్ బస్సులను ప్రారంభించారు. పొన్నూరులో ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర ఉచిత బస్సులను ప్రారంభించారు. బస్సులను మరమ్మతుచేసి రంగులు వేసి కొత్తబస్సులుగా రూపొందించారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులను విజయవాడ ఫ్లాట్ ఫాం వద్ద ప్రారంభించారు. వీటిలో తొలుత టిడిపి మహిళా కార్యకర్తలు ఎక్కి సందడి చేశారు. వీరితో ఎమ్మెల్యేలు కరచాలనం చేసి కండక్టర్లు ఇచ్చిన ఉచిత టిక్కెట్లను అందించారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ సజీల, ఎపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్, లిడ్‌క్యాప్ చైర్మన్ పి.మాణిక్యారావు పాల్గొన్నారు. నరసరావుపేటలో ఉచిత బస్సులను ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ప్రారంభించారు.

విన్నవించినా పట్టించుకోనందునే నష్టం

(మొదటి పేజీ తరువాయి)

వరికూడా పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. ఇప్పటికే కౌలు కాక రైతులు ఎకరాకు రూ.10 వేలు ఖర్చు చేశారని, వారి పరిస్థితి మరీ దారుణంగా ఉందని అన్నారు. చినకాకాని వద్ద గుంటూరు ఛానల్‌కు గండిపడి పంట పొలాలపై వరదనీరు పోటెత్తిందని, గతేడాది కూడా ఇలాగే జరిగినా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ ఏడాదీ నష్టం తప్పలేదని విమర్శించారు. కాల్వల ఆధునీకరణ, గుర్రప్ప డెక్క తొలగింపుపై పలుమార్లు విన్నవించినా సరిగా స్పందించలేదన్నారు. వానల వల్ల వరితోపాటు పసుపు, కూరగాయలు, ఆకుకూరలు కూడా దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా కాల్వలను వెడల్పు చేసి పటిష్ట పరచాలని, ఆధునికరించాలని, మురుగునీరు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా పైరు దెబ్బతిన్న కాజ గ్రామ రైతులు సింహాద్రి రామిరెడ్డి చెన్నం కుమారస్వామి, చాగంటి సాంబిరెడ్డి మాట్లాడుతూ ఆగస్టు నెల వచ్చేసిందని, ఇప్పుడు వరి దెబ్బతింటే మళ్లీ సాగుకు సమయం సరిపోదని ఆందోళన వెలిబుచ్చారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. పరిశీలనలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు, నాయకులు మాణిక్యాల నాగేశ్వరరావు, కారుమూరు గోపాలరెడ్డి, మేడా శివయ్య, పులగం ప్రకాశ్ రెడ్డి, గాదె మాధవరెడ్డి, గాదె గోపాలరెడ్డి, సత్యమా రెడ్డి, పాలేటి అప్పారావు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ ర్యాలీలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రగతినగర్, రామిరెడ్డితోట, పోస్టల్ కాలనీ, కోబాల్ట్‌పేట ప్రాంతాలలో ట్యూషన్ విద్యార్థులతో స్వాతంద్ర్య దినోత్సవ ర్యాలీలు నిర్వహించారు. విద్యార్థులు జాతీయ నాయకులు చిత్రపటాలు, జాతీయ జెండాలు, రంగురంగుల బెలూన్లు చేతబూని నినాదాలు చేసుకుంటూ, దేశభక్తి గేయాలతో ఉత్సాహంగా ర్యాలీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు గుంటూరు నగర తూర్పు కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రాధ, కె.శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె. సమీర్, ట్యూషన్ నిర్వాహకులు పవిత్ర, బ్రహ్మానందం, నక్క మస్తాన్రావు, పాములు, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



ప్రగతి నగర్‌లో..



కోబాల్ట్‌పేటలో

కోబాల్ట్ పేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి ఎ.కళ్యాణి ప్రసంగించారు.కార్యక్రమంలో చిల్డ్రన్స్‌క్లబ్ కో కన్వీనర్ ఎస్.పద్మ సత్యనారాయణ, నాగలక్ష్మి చిన్నారులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


జెండా ఎగర వేస్తున్న తహశీల్దారు రాఘవరావు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ జి.రాఘవరావు జాతీయ జెండాను ఎగర వేసి స్వాతంత్ర దినోత్సవ వేడుక ప్రాముఖ్యం గురించి మాట్లాడారు. పోలీస్‌స్టేషన్లో సీఐ షేక్‌నాగూర్‌మేరా సాహెబ్, వీడియో కార్యాలయంలో ఎంపీడీవో డేవిడ్ ప్రభాకర్, ఎన్నార్ఐ ఇంజనీరింగ్ కాలేజీలో, ఇంటెల్ హైస్కూల్లో డైరెక్టర్ డాక్టర్‌కోనూరు జయకుమార్, బాసర కాన్సెప్ట్‌స్కూల్ డైరెక్టర్ సాదినేని మురళీకృష్ణ, ఆపిల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోర పాకుల అజయ్‌కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ ఉద్దేశాన్ని తెలిపారు.

ప్రజాశక్తి - మంగళగిరి

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరిలోని ప్రొహిబిషన్,ఎక్సైజ్ రాష్ట్ర కార్యాలయము నందు ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డైరెక్టర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శ్రీ రాహుల్ దేవ్‌శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిశాంత్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రొబిషన్, ఎక్సైజ్ డిపార్టుమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జాయింట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, ప్రొబిషన్ ఎక్సైజ్ సూపరిం టెండెంట్లు, ఇతర ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి పీహెచ్‌సిలో వైద్యాధికారిని డాక్టర్ శాంత కుమారి పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హరినాథ్, తాడేపల్లి పిహెచ్‌సి, 108 స్టాఫ్ పాల్గొని జయప్రదం చేశారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయం (దొంతిరెడ్డి అంజిరెడ్డి భవన్)లో వైసీపీ పట్టణ అధ్యక్షులు బుర్ర ముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. టిడిపి కార్యాలయంలో జాతీయ జెండాను వెంకటరావు, నెహ్రూ బొమ్మసెంటర్, గౌడ్ కళ్యాణ్ మండపం జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కే. సలీం ఆవిష్కరించారు. తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, ఎఫ్‌సిఐ గోడౌన్స్, పోస్ట్‌ఆఫీస్ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరించారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూలులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం గతేడాది 10వ తరగతిలో ఫస్ట్, సెకండ్,థర్డ్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కత్తిక రాఘవ రావు రూ.5వేలను, స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహణకు టిడిపి సీనియర్ నాయకులు ఎస్.కెకొలేశా రూ.5వేలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకుఅందించారు. గ్రామమాజీ సర్పంచులు వడ్డేశ్వరం బిక్షాలు, ఈపూరి బాబు, కాట్రగడ్డ మధుసూదనరావు, పాఠశాల వైస్‌చైర్మన్ మరియదాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌జెడి ఆఫీసు పర్యవేక్షకులు శ్రీనివాసరావుకు అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాఠశాల విద్య గుంటూరు ఆర్‌జెడి కార్యాలయంలో పర్యవేక్షకులు టి.వి.శ్రీనివాసరావు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ చేతులమీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానికగంగానమ్మపేటలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. క్విట్ ఇండి యా ఉద్యమంలో అసువులు బాసిన స్వతంత్ర సమర యోధుల రణరంగ్ చౌక్‌స్థూపాలకువద్ద అంజలి ఘటిం చారు. అనంతరం శివకుమార్ పుట్టినరోజు వేడుకలను పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు రూపొందించిన శివకుమార్ పేరుతో ఆడియో సాంగ్ రిలీజ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్‌ఛైర్మన్ అత్తోట నాగవేణి, కౌన్సి లర్లు కొర్ర యశోద, పెదలంక లక్ష్మీలావణ్య, ఎం.ప్రభా కర్, టి. రమేష్, సి. శ్రీనివాసరావు, కళ్ళం వెంకటప్ప రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో యువత గొప్ప పౌరులుగా ఎదగాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఎగరవేశారు. నగరంలోని తూర్పు శాసన సభ్యుల వారి కార్యాలయం, మాయాబజార్ సెంటర్, బేరింగ్ అసోసియేషన్, ట్యాక్సీ స్టాండ్ అసోసియేషన్, ఇంజనీరింగ్ వర్కర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రైమ్ ఆస్పత్రిలో...

స్థానిక నాజ్ సెంటర్ ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా ఏపీఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగ మూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా పలువురు స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబ సభ్యులను తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ సత్కరించారు. పట్టణంలో నాజర్ పేటకు చెందిన జి.మల్లీశ్వరి, కొత్తపేటకు చెందిన ఎం నాగరత్నమ్మ,నందుల పేటకు చెందిన ఎండి రబియా, చిలకపాటి రజిత కుమారిని వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించి, సత్కరించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సమరయోధులను సత్కరించడం, వారిని స్మరించుకోవడం మంచి సంప్రదాయంగా చెప్పారు. కార్యక్రమంలో డిటి శివప్రసాద్, ఆర్ఐ వి.జాన్, వీఆర్వోలు పాల్గొన్నారు.


దీక్షల్లో కూర్చున్న ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు

255వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 255వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ కార్యదర్శి కూరపాటి స్టీవెన్, ఏఐటీయూ న్యూ కొర్రపాటిఆదినారాయణ, సిపిఎ నాయకులు ఎమ్మెల నరసింహారావు (విశాలాంధ్ర) ప్రారంభించారు. దీక్షలలో దర్శిబేబి, యూకాసమ్మ, బి నవనీతమ్మ, విరిబ్బా, జి.కొండా కూర్చున్నారు. వి.దుర్గారావు, స్టీవెన్ మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు నష్టపరిహారం ఇచ్చిన రోజే వారికీ సంతోషకరమైన స్వాతంత్ర దినోత్సవం అని చెప్పారు. 79 సంవత్సరాల ఈ స్వతంత్ర దేశంలో, రాష్ట్ర నిర్మాణంలో సిమెంట్ కార్మికుల కృషి ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని కార్మికుల సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి.నాగేశ్వరరావు, బి.సూర్యప్రకాష్, వై.సాంబశివరావు, గురవయ్య, తుపాకుల నాగేశ్వరరావు, పిచ్చయ్య, భాష, మాణిక్య రావు, దానయ్య, కాశీం మహిళలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకోండి

ప్రజాశక్తి- తాడేపల్లి

ఈనెల 13వ తేదీ ప్రమాదవశాత్తు కృష్ణా నదిలో పడి మృతి చెందిన ప్రసంగి వీర ఉపేంద్ర (21), ప్రసంగి కామేశ్వర రావు (19) కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య కోరారు. శుక్రవారం తాడే పల్లి సీతానగరం బాధిత కుటుంబాలను సిపిఐ నేత లతో కలిసి పరామర్శించారు. ఆయన మాట్లాడు తూ కూలి చేసుకునే ప్రసంగి వీర ఉపేంద్ర, ప్రసంగి కామేశ్వరరావు కుటుం బాలకు రూ. 10 లక్షలను తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడి మెల్ల వెంకటయ్య, సైకం సురేష్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కనీస వేతనాలివ్వండి

ప్రజాశక్తి-గుంటూరు

పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ అన్నారు. పాత గుంటూరులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశం సుబాష్ చంద్రబోస్ అధ్యక్షతన నిర్వహించారు. దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావట్లే దన్నారు. చాలా పంచాయతీల్లో రూ.6వేలకు మించి ఇవ్వట్లేదని అవి కూడా 8 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పంచాయతీ కార్మికుల్ని టెండర్‌తో సంబంధం లేకుండా విధుల్లో కొనసాగించాల హైకోర్టుతీర్పును పట్టించుకోవ ట్లేదన్నారు.కనీస వేతనం రూ.26వేలు, చట్టబద్ధమైన సెలవులు అమలు, ప్రమాద బీమా రూ.10 లక్షలు, దహన సంస్కారాలకు రూ.20వేలు డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించని నేపథ్యంలో త్వరలో ఆందోళనలు చేపడతామని చెప్పారు. సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాసరావు, సభ్యు లు పి.మేనకరావు, సిహెచ్.శేషగిరిరావు, నూతక్కి వీరయ్య, ఇ.సంగమేశ్వరరావు పాల్గొన్నారు.

బిజెపి విధానాలను ప్రతిఘటించండి

ప్రజాశక్తి - మంగళగిరి

దేశ రక్షణ కోసం రెడ్‌షర్ట్ ఆర్మీ సిద్ధం కావా లని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. ఈనెల 28వ తేదీన ఒంగోలులో జరగనున్న రాష్ట్ర మహాసభలకు రెడ్‌షర్ట్ వాలంటరీలకు మంగళగిరి పట్టణంలోని కనక దుర్గమ్మ అమ్మవారి గుడి వెనకాల ఉన్న ప్రాంగణంలో శిక్షణ ఇస్తున్న శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలోని విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి రెడ్‌షర్ట్ ఆర్మీ సిద్ధం కావాలని అన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరపతయ్య, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు, ఏ.శ్రీనివాసరావు, ఎం.సుహాస్, ఎస్కే సుభాని పాల్గొన్నారు.

గంజాయి ముఠా అరెస్టు

గంజాయి, బంగారం స్వాధీనం

ప్రజాశక్తి - నాదెండ్ల

చిలకలూరిపేట, చుట్టుపక్కల ప్రాంతాల్లో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు పల్నాడు జిల్లా పోలీసులు చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో భారీ విజయం సాధించారు. గంజాయి అక్రమంగా అమ్ముతున్న ఏడు మందితో పాటు, గంజాయి తాగుతున్న 11మందిని చిలక లూరిపేట రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 2.44 లక్షల విలువైన 2.44 కిలోల గంజాయి, రూ.3,500 నగదు, 5 సెల్ ఫోన్లు మరియు సుమారు 117 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల చాకచక్యంతో అదుపులోకి నిందితులు

పల్నాడు జిల్లా ఎస్పీ ఆర్. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నరసరావుపేట ఇన్‌ఛార్జి డీఎస్పీ ఎం.హనుమంతరావు పర్యవేక్షణలో చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. చిలకలూరిపేట, నాదెండ్ల పరిసర ప్రాంతాల్లో గంజాయి అక్రమ కొనుగోళ్లు, అమ్మకాలపై నిఘా ఉంచారు. నాదెండ్ల ఎస్.ఐ. జి.పుల్లారావుకు అందిన పక్కా సమాచారంతో పోలీసులు గణపవరం గ్రామంలోని ప్రసన్న వంశీ కృష్ణ స్పిన్నింగ్ మిల్లు దగ్గర దాడి చేశారు.

స్వాతంత్ర్యోద్యమంలో చేబ్రోలు స్త్రీలు

కదన రంగంలో 60 మంది మహిళలు

గాంధీజీతోపాటు పలువురు ప్రముఖుల ప్రశంసలు

ప్రజాశక్తి - చేబ్రోలు

బ్రిటీష్ వారి నుండి దేశానికి స్వాతంత్ర్యం కోసం సాగిన పోరాటంలో చేబ్రోలుది ఘన చరిత్ర. పురుషులతోపాటు 60 మంది వరకు మహిళలనూ కదన రంగంలోకి దించిన చేబ్రోలు ఎందరో ప్రముఖుల దృష్టిని నాడు ఆకర్షించింది. గాంధీజీ ప్రత్యేక అభినందనలనూ ఇక్కడి పోరాట వీరులు అందు కున్నారు. 1921లో సహాయ నిరాకరణ ఉద్యమం, 1967లో సైమన్ కమిషనుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, అనంతరం ఉప్పు సత్యాగ్రహం, చీరాల - పేరాల ఉద్యమం ఇలా అన్నింటిలోనూ చేబ్రోలు వాసులు సమరశీలంగా పోరాడారు. ఇక్కడి స్త్రీల పోరాటం నాడు దేశంలోని పలువురిని ఆకర్షించగా అనేక మంది స్ఫూర్తి పొంది ఉద్యమాల్లోకి దూకారు. వాసిరెడ్డి నాగమ్మ, సూర్యదేవర రాజ్యలక్ష్మమ్మ, చెరుకూరి సీతారామమ్మ హిందీ పాఠశాలను నడిపి, 70 మంది స్త్రీలు హిందీ నేర్చుకునేలా చైతన్యపరిచారు. ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తున్న ఈ పాఠశాలను ప్రకాశం పంతులు, ఆచార్య రంగ, వెంకటప్పయ్య, లక్ష్మీబాయమ్మ కొండ పార్వతి సందర్శించి అభినందించారు. సీతా రావమ్మ, కౌసల్య బుర్ర కథలతో ప్రజలను చైతన్య స్ఫూర్తి రగిల్చగా వాసిరెడ్డి బాపయ్య, బసవ లింగయ్య, గౌతలచ్చన్న బ్రిటీష్ వారితో పోరాడి మూడుసార్లు జైలు శిక్ష అనుభవించి బ్లాక్ క్యాప్ గ్రహీతలుగా నిలిచారు. పాటిబండ్ల నాగేశ్వరరావు, వాసిరెడ్డి చంద్రశేఖరం, వాసిరెడ్డి పెద్ద పిచ్చయ్య, వాసిరెడ్డి నాగేశ్వరరావు, వాసిరెడ్డి బాపయ్య జైలు శిక్ష అనుభవించి తామ్ర పత్ర గ్రహీతలుగా నిలిచారు.





చేబ్రోలు నుండి స్వాతంత్ర్య పోరాటంలో కీలకంగా వ్యవహరించిన వారి వివరాలను స్థానిక ప్రెసిడెన్సీ హైస్కూల్ డైరెక్టర్ బన్‌బాబు వాసిరెడ్డి తెలిపారు. వారిలో.. గాదె చిన్నపరెడ్డి, వాసిరెడ్డి ఎర్రయ్య, వాసిరెడ్డి వెంకటరామయ్య, షేక్ మస్తాన్ సాహెబ్, సూర్యదేవర లక్ష్మీపతి, పినపాల నాగభూష ణం, వాసిరెడ్డి వెంకటప్పయ్య, కఠారి శ్రీరాములు, మునిపల్లి వెంకట చలపతిరావు, సూర్యదేవర భద్రయ్య, పండిట్ నందన్ శర్మ, బొద్దపాటి సుబ్బారావు, దేవరపల్లి బసవ నాగయ్య, కారు మంచి సీతారామయ్య, పాటిబండ్ల నాగేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, సూర్యదేవర అనంతరామయ్య, దేవభక్తుని మృత్యుంజయుడు, కుందేటి రామకోటయ్య, వాసిరెడ్డి భాను ప్రసాద్, వాసిరెడ్డి సుబ్బారావు, భీమన వీరయ్య, అన్నవరపు వెంకటేశ్వర్లు, సూర్యదేవర వెంకట కృష్ణయ్య, దేవ భక్తుని బసవ లింగయ్య, వాసిరెడ్డి పార్వతమ్మ, పాటిబండ్ల పార్వతమ్మ , గొల్ల మూడి రత్నమ్మ, వాసిరెడ్డి నాగమ్మ, సూర్యదేవర అన్నపూర్ణమ్మ, వాసిరెడ్డి హనుమాయమ్మ, రావెళ్ళ వెంకయ్య, పాటిబండ్ల అన్నపూర్ణమ్మ, పాటిబండ్ల లకితాండమ్మ, సూర్యదేవర హైమా వతి, జాగర్లమూడి హనుమాయమ్మ, సూర్యదేవర పేద, చిన్న రాజ్య లక్ష్మమ్మలు, చెరుకూరి సీతారామమ్మ, దేవభక్తుని లక్ష్మీతులసమ్మ బ్రిటీష్ పాలకులను గడగడలాడించి మనకు సాంతంత్ర్యం సిద్ధించడం కోసం త్యాగాలు చేశారు.



దొడ్లేరులో కలెక్టర్, ఎస్పీ పరిశీలన

ప్రజాశక్తి - క్రోసూరు

దొడ్లేరులో చెరువు కట్ట తెగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు, డిఎస్పీ హనుమంతరావు ఆదేశించారు. భారీ వానల నేపథ్యంలో గ్రామాన్ని వారు శుక్రవారం సందర్శించారు. పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని, గంటకి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. రెవెన్యూ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో విఆర్‌ఒ, విఆర్‌ఎలు ఉండాలని ఆదేశించారు. ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని ఊటుకూరులో బాల్య వివాహాన్ని అధికారులు శుక్రవారం అడ్డుకున్నారు. 17 ఏళ్ల బాలికకు పెళ్లి చేస్తున్నట్లు తెలుసుకున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.వెంకట లక్ష్మి, ఎంపిడిఒ రవికుమార్ ఊటుకూరు గ్రామానికి చేరుకున్నారు. సర్పంచ్ , సెక్రటరీ, అంగన్వా టీచర్స్, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ యూనిట్ గుడ్ షెఫర్డ్ సంస్థతో కలిసి గ్రామ పెద్దలు, బాలిక తల్లిదండ్రులతో మాట్లాడి పెళ్లిని ఆపించారు. 19 ఏళ్లు నిండిన తర్వాత పెళ్లి చేయాలని సూచించారు. లేకుంటే పెళ్లి చేసినవారితోపాటు సహకరించిన వారిపైనా చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



పోలీసుల ఆదుపులో వైసిపి నాయకుడు?

స్టేషన్ ఎదుట బంధువుల ధర్నా

ప్రజాశక్తి - మాచర్ల

మాజీ ఎంపిపి బూడిద మంగమ్మ కుమారుడు, వైసిపి నాయకుడైన శ్రీనును మాచర్ల పోలీసులు హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకొని శుక్రవారం మాచర్లకు తీసుకొచ్చినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న శ్రీను బంధువులు మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చారు. శ్రీనును అన్యాయంగా అరెస్టు చేశారని, వెంటనే కోర్టులో హాజరు పరచాలని స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. అనంతరం బస్టాండ్ కూడలిలో బైటాయించారు. వారితో పట్టణ ఎస్ఐ వెంకటరమణ మాట్లాడి ధర్నాను విరమింపజేశారు. శ్రీను అరెస్టును పోలీసులు ఇంకా ధ్రువీకరించలేదు.

సెలూన్లకు ఉచిత విద్యుత్ కోసం వినతి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : మాచర్ల నియోజకవర్గ, పట్టణ పరిధిలో నాయీబ్రాహ్మణులు నిర్వహిస్తున్న సెలూన్‌లకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు నాయకులు శుక్రవారం విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు డి.ప్రసాదరావు, ఎం.హనుమంతరావు, ఎస్.నారాయణ, కె.సుబ్బారావు, ఎం.వెంకటేశ్వర్లు, కె.సాంబయ్య, ఎం.శ్రీనివాసరావు, ఎస్.మురళి, డి.అంకారావు, పి.శ్రీను పాల్గొన్నారు.

కోలాహలంగా ఉచిత బస్సు పథకం ప్రారంభం



ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో మహిళా సాధికారత స్వప్న సాధనలో ఉచిత బస్సు ప్రయాణం మైలురాయిగా నిలుస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణమైన స్త్రీ శక్తి పథకాన్ని శుక్రవారం ఆయన ఈపూరు మండలం కొచ్చెర్ల వద్ద ప్రారంభించారు. అనంతరం డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలసి వినుకొండ వరకు బస్సులో ప్రయాణించారు. మహిళలకు టికెట్లు ఇచ్చారు. అనంతరం వినుకొండ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సగటున రోజుకు 25 లక్షలమంది మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా బస్సు ప్రయాణం చేసే అవకాశం ఉందన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో స్త్రీ శక్తి పథకాన్ని టిడిపి పల్నాడు అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్‌తో కలిసి లక్ష్మీనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించవచ్చని చెప్పారు. అనంతరం మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా సిఎం, డిప్యూటీ సిఎంల చిత్రపటాలకు మహిళలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు, యార్డు చైర్మన్ కె.శోభారాణి శ్రీనివాసరావు, నాయకులు వై.రామస్వామి, డి.నాగేశ్వర రావు, ఎం.వెంకటేశ్వరరావు, గుడిపూడి సొసైటీ అధ్యక్షులు



జి.అప్పారావు, ఎం.సాంబశివరావు, మల్లారెడ్డి, ఎం.రాం బాబు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సత్తెనపల్లి పట్టణం లోని వెంకటపతి నగర్ సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ మహిళా కాలేజీ హాస్టల్లో విద్యార్థినులకు నోట్ పుస్తకాలు, పెన్నులను ఎమ్మెల్యే కన్నా పంపిణీ చేశారు.

ప్రజాశక్తి - మాచర్ల



మహిళలకు ప్రభుత్వం అందించిన కానుక స్త్రీ శక్తి పథకమని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్థానిక బస్‌డిపోలో ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆయన ప్రారంభించి బస్సులో మహిళలకు ఉచిత టికెట్లు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చన్నారు. ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ ఐడీలలో ఏదో ఒకటి చూపించి కండక్టర్ జారీ చేసే జీరో ఫేర్ టికెట్‌తో ఉచితంగా ప్రయాణించవచ్చని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని ట్రాన్స్‌జెండర్లకు సైతం వర్తింపజేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ పథకం అమలుతో ఏపీ ప్రభుత్వంపై ఏటా రూ.1,942 కోట్ల అదనపు భారం పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ వీరాస్వామి, మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్, మార్కెట్ యార్డు చైర్మన్ ఆర్.మధుయాదవ్, వై.మల్లికార్జునరావు, కె.వెంకటేశ్వర్లు, అక్కిరెడ్డి పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలు అందుకుంటున్న మాచర్ల ఎస్ఐ నఫీష్ బాషా, కమిషనర్ వేణుబాబు, తదితరులు.. సాంబేలు శాంతిబాయి, తహశీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్ఐ అనీల్‌కుమార్

పురస్కారం అందుకుంటున్న పంచాయతీ కార్యదర్శి, ఎక్సైజ్ ఎస్ఐ నాగలక్ష్మి, గంజి వీరాస్వామి

వై.శివకోటేశ్వరరావు, వి.పవన్ కుమార్, ఎస్.నాగలక్ష్మి

ఉత్తమ ఉద్యోగులకు సేవా పురస్కారాలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో ప్రశంసా పత్రాలు అందించారు. ఉత్తమ ఉద్యోగులకు మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు వీటిని ప్రదానం చేశారు. పలువురు జిల్లాస్థాయిలో ఉత్తమ సేవా పురస్కారాలతోపాటు రాష్ట్రస్థాయిలోనూ అందుకున్నారు.

మాచర్ల రూరల్ సిఐ షేక్ నఫీష్ బాషా రాష్ట్రస్థాయిలో పురస్కారానికి ఎంపికవగా నరసరావుపేటలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నుండి ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు అభినందించారు. మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు ఉత్తమ సేవా పురస్కారాన్ని మంత్రి మనోహర్ నుండి అందుకోగా మున్సిపల్ కార్యాలయ షరాబు సుభాని, మరో ఇద్దరు సచివాలయ సిబ్బంది ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. ప్రముఖ విద్యావేత్త, రచయిత్రి, సమాజ సేవకురాలు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ సాంబేలు శాంతిబాయి మంత్రి నాదెండ్ల మనోహర్, కలెక్టర్ అరుణ్‌బాబు నుండి బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకున్నారు. తహశీల్దార్ కిరణ్ కుమార్, ఆర్ఐ ఇంటూరు అనీల్ కుమార్ ఉత్తమ సేవా పురస్కారాలను కలెక్టర్ అరుణ్‌బాబు నుండి అందుకున్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : మండలంలోని కొమెరపూడి, భట్లూరు, కంటెపూడి పంచాయతీ కార్యదర్శులు కుంబ వెంకటేశ్వరరావు, సి హెచ్ శ్రీనివాసరావు, కాలపల్లి అంజిరెడ్డి ఉత్తమ సేవా పురస్కారాలను మంత్రి నాదెండ్ల మనోహర్, కలెక్టర్ పి.అరుణ్బబు నుండి అందుకున్నారు. ఎక్సైజ్ ఎస్సై కె.నాగలక్ష్మికి రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ ప్రశంసా పత్రాన్ని ఇచ్చి అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సత్తెనపల్లి ఎక్సైజ్ కానిస్టేబుల్స్ వి.హనుమ, కె.రాంబాబుకు మంత్రి మనోహర్, కలెక్టర్ అరుణ్‌బాబు ప్రశంసా పత్రాలను అందచేశారు. 24 ఏళ్ల నుండి సామాజిక సేవ చేస్తున్న గంజి వీరాస్వామికి కలెక్టర్ పి.అరుణ్‌బాబు ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు.

ప్రజాశక్తి-ఈపూరు : ఈపూరు సచివాలయంలో వెల్ఫేర్ - ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన వై.శివకోటేశ్వరరావు కలెక్టర్ నుండి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వేములపాటి పవన్ కుమార్, మండలంలోని ఎ.ముప్పాళ్ల శాఖ గ్రంథాలయ పాలకులు ఎస్.నాగలక్ష్మి ప్రశంసా పత్రాలను మంత్రి మనోహర్ నుండి అందుకున్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట : పట్టణ మున్సిపల్ రెవెన్యూ అధికారి పి.సుబ్బారావుకు ఉత్తమ సేవ పురస్కారాన్ని మంత్రి మనోహర్ ప్రదానం చేశారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు : తహశీల్దార్ ఎం.ధనలక్ష్మి, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ సోమయాజులకు, ఏవో డి.కృష్ణయ్య, ఎస్ఎస్ఐ గిరిబాబుకు మంత్రి మనోహర్, కలెక్టర్ అరుణ్‌బాబు ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. జన చైతన్య సమితి కో-ఆర్డినేటర్ టి.సాంబశివరావుకు, వీఆర్వో శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్ షర్మిలకు, డీవీస్ లీగల్ సర్వీసులు గాను ఎన్.కోటయ్యకు, జెడ్‌బిఎన్ ఎఫ్ఎంటి మధుబాబు అవార్డులు అందుకున్నారు.

ప్రజాశక్తి - రొంపిచర్ల : డిఆర్‌డిఎ ఎపిఎం తానికొండ సోమశేఖర్ ఉత్తమ సేవా పురస్కారాన్ని మంత్రి మనోహర్ నుండి అందుకున్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్: మాచర్ల రూరల్ సిఐ షేక్ నఫీజ్ బాషా రాష్ట్ర స్థాయి సేవా పతకాన్ని, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ సి అండ్ బి ఎఇఇ హిమబిందు జిల్లా స్థాయి సేవా పురస్కారాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్, కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు నుండి అందుకున్నారు. ఫిల్టర్ హౌస్ గ్రేడ్-4 ఆపరేటర్ గొల్లా వెంకటేశ్వర్లుకు ఉత్తమ సేవా అవార్డును మాచర్ల ఎస్ఎస్‌పీ ఓఅండ్ఎం ఈఈ టి.రమేష్ అందజేశారు.

ప్రజాశక్తి - వెల్దుర్తి : ఎంపిడిఒ ప్రసాద్‌రావు ఉత్తమ సేవా పురస్కారాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్, కలెక్టర్ అరుణ్‌బాబు అందించారు. ఆయనకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాబు నాయక్, హౌసింగ్ ఏఈ దుర్గా ప్రసాదు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశక్తి - నరసరావుపేట : స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో పలువురు పోలీసులకు ఉత్తమ సేవా పతకాలను ప్రదానం చేశారు. అందుకున్నవారిలో నరసరావుపేట ఎఆర్ ఎస్ఐ, డిఎఆర్ బి.రమేష్, వినుకొండ సిఐ యు.శోభన్‌బాబు, సత్తెనపల్లి సిఐ ఎం.వి.సుబ్బారావు, మాచర్ల రూరల్ సిఐ షేక్ నఫీజ్ బాష, చిలకలూరిపేట పట్టణ ఎఎస్ఐ టి.హరిబాబు, గురజాల ఎఎస్ఐ షేక్ మస్తాన్‌వలి, రాజుపాలెం హెడ్ కానిస్టేబుల్ సి.హెచ్.నరసింహారావు, నరసరావుపేట రూరల్ హెడ్ కానిస్టేబుల్ సి.హెచ్.శ్రీనివాసరావు నరసరావుపేట ఎఆర్ ఎస్ఐ షేక్ కాలేషా, ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ యు.వడ్డీకాసులు సహా 47 మందికి ప్రశంసా పత్రాలను అందచేశారు.



ప్రశంసా పత్రాలు అందుకుంటున్న పి.సుబ్బారావు, ధనలక్ష్మి, సోమయాజులు, టి.సోమశేఖర్, నఫీజ్ బాష, హిమబిందు, వెంకటేశ్వర్లు, ప్రసాదరావు, రమేష్







తెనాలిలో జండా వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ సంజన సింహ, ఎఎన్‌యూలో జెండా వందనం చేస్తున్న ఇన్‌చార్జి విసి, విలువిద్య క్రీడాకారిణి షణ్ముఖికి చెక్కు అందజేస్తున్న ఎస్ఆర్ఎం యాజమాన్యం

స్వాతంత్రోద్యమంలో త్యాగధనుల స్ఫూర్తిని స్మరించుకోవాలి

ప్రజాశక్తి - తెనాలి

స్వాతంత్రోద్యమంలో అసువులు బాసిన త్యాగధనుల స్ఫూర్తిని స్మరించుకోవాలని సబ్ కలెక్టర్ సంజనా సింహ అన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను సబ్ కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు తహశీల్దార్లు, డిప్యూటీ తాశీల్దారులు, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక కోర్టు భవనాల ప్రాంగణంలో 11వ అదనపు జిల్లా జడ్జి డి.శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ బృందం, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలలో..

పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ వి లక్ష్మీపతిరావు, ఎంఈ శ్రీకాంత్, ఎసిపి వాణి, మేనేజర్ విల్సన్ జయకర్, వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిటి ప్రసాద్, ఆర్ఐ వి.జాన్, విఆర్ఓలు, విఆర్ఎలు పాల్గొన్నారు.

ఎఎన్‌యూలో...

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వర్సిటీ ఇన్‌చార్జి విసి కె.గంగాధరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ జి సింహాచలం, రెక్టార్ కె. రత్న షీలా మణి, పీపీఎస్ పాల్ కుమార్, వర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వడ్డేశ్వరం గ్రామంలో ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఎస్.కె మౌలాలి, పంది నాగబాబు, రవికుమార్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

రాజధానిలో..

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో విద్యాసంస్థల్లో వేడుకలు నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో హైకోర్టు సమీపంలోని ఆటో స్టాండ్ వద్ద జాతీయ పతాకాన్ని హైకోర్టు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది సిహెచ్ వరలక్ష్మి ఎగురవేశారు. హైకోర్టు ద్వారా అసోసియేషన్ సభ్యులు పీ ఎస్ పి సురేష్ పలువురు న్యాయవాదులు, సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హైకోర్టు ఆటో స్టాండ్ అధ్యక్షులు జెట్టి నరేష్, పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా ఆటో డ్రైవర్ల ఉపాధికి ఇబ్బంది లేకుండా, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వాహన మిత్ర పథకం ద్వారా ఆటో డ్రైవర్ల కుటుంబాలకు 25 వేలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీలో..

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

స్థానిక ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య మనోజ్ అరోరా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మనోజ్ అరోరా ఉద్యోగాలను ఉద్దేశించి ప్రసంగించారు. యూనివర్సిటీకి చెందిన అంతర్జాతీయ స్థాయి విలువిద్య క్రీడాకారిణి షణ్ముఖి నాగ సాయికి యూనివర్సిటీ యాజమాన్యం తరపున రూ 10 లక్షల ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్, రిజిస్టర్ డాక్టర్ ప్రేమ్ కుమార్, డైరెక్టర్లు అనూప్ సింగ్, రేవతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ అన్నవరపు కృష్ణ ప్రియ, జెండా ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రభోద్

ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీలో..

ఎన్.ఆర్.ఐ మెడికల్ కాలేజీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆహ్లాదకరంగా, దేశభక్తి ఉప్పొంగేలా నిర్వహించబడ్డాయి. వేడుకకు ముఖ్య అతిథిగా 2020 బ్యాచ్ బెస్ట్ అవుట్‌గోయింగ్ స్టూడెంట్ అవార్డు అందుకున్న డాక్టర్ అన్నవరపు కృష్ణ ప్రియ తన కుటుంబ సభ్యులు, ప్రిన్సిపాల్ డాక్టర్ శివ ప్రభోద్‌తో పాటు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతపై ప్రేరణాత్మక ప్రసంగం అందించారు. ఆమె మాట్లాడుతూ "రాయప్రోలు వారి గీతంలో తెలిపినట్టు ఏ దేశమేగినా, ఎండు కాలిడినా, ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలుపరా నీ జాతి నిండు గౌరవము అనే మాటను ఎప్పుడూ మరవకూడదు. దేశ కీర్తిని ఎల్లప్పుడూ గౌరవించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటపతి రాజు ఆధ్వర్యంలో మార్చ్ పాస్ట్ నిర్వహించారు. సెక్యూరిటీ సిబ్బంది మరియు సిబ్బందంతా సమన్వయంతో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



జెండా వందనం చేస్తున్న చైర్మన్ యనమల ఈశ్వర్

మార్తా గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక సుల్తానాబాద్‌లోని మార్త గ్రూప్ ఆఫ్ నర్సింగ్ విద్యాసంస్థల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చైర్మన్ యనమల ఈశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వతంత్ర ప్రజాస్వామ్య సౌధం మన దేశమని అన్నారు. కార్యక్రమంలో నెంబర్ -1 ఛానెల్ సిఎండి మంచాల సాయి సుధాకర్ నాయుడు, ప్రిన్సిపల్ పి. ఆదిలక్ష్మి, మేనేజర్ గిద్యోను, నర్సింగ్ ట్యూటర్స్ నిర్మలా కుమారి, నళిని, రత్న ప్రియ, రాజేశ్వరి, అకౌంటెంట్ దేవర్దనరావు, ఎస్.రాజేష్ పాల్గొన్నారు.



నగదు పురస్కారం అందుకున్న విద్యార్థినిలు

విద్యార్థులకు నగదు పురస్కారం

ప్రజాశక్తి - కొల్లిపర

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులకు గుశక్రవారం నగదు పుస్కారం అందజేశారు. విద్యార్థిని గరిక విష్ణుప్రియ కావేరి (578/600)కి మొదటి బహుమతి, ఆరే లోకేశ్వరి (577/600)కి ద్వితీయ బహుమతి, మానస (542/600) తృతీయ బహుమతి నగదును అత్తోట గ్రామవాసి పూర్వ విద్యార్థి జాతీయ రహదారుల సర్వీస్ లో పనిచేసే రిటైర్డ్ అయిన యర్రు బాలకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ బయోమెడికల్ ఇంజనీర్ భీమవరపు వేణుగోపాల్ రెడ్డి, రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి ఆరిమండ బసవ కుటుంబ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ సౌజన్య, గణిత ఉపాధ్యాయులు నంది వెలుగు ఫణి, శ్రీనివాస్ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ప్రతిభా పురస్కారాలు పొందిన బర్కత్ ఆలీఖాన్, ఎస్ఎస్ఎస్ సుకుమార్

ఎపిపిలకు జిల్లా ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

స్థానిక పోలీసు పెరెడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో గుంటూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బర్కర్ ఆలీఖాన్‌ను క్రిమినల్ కేసులు, పోక్సో కేసులలో అత్యధికంగా శిక్షలు వేయించటంలో ప్రతిభ కనబరిచినందుకుగాను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ చేతులమీదుగా ప్రతిభా పురస్కారం అందుకున్నారు. అలాగే గుంటూరు 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎపిపిగా పనిచేస్తున్న ఎస్-ఎస్ఎస్ సుకుమార్ ప్రాసిక్యూషన్‌లో ప్రతిభ కనబరిచి నందుకు లోకేష్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

ఉచిత బస్సుకు మహిళల నుండి విశేష స్పందన

ప్రజాశక్తి - దుగ్గిరాల

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం శ్రీ శక్తి పథకంను సిఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రారంభించ నున్నందున, ఈ కార్యక్రమంలో పాల్గనేందుకు మండల కేంద్రం దుగ్గిరాల నుండి అధిక సంఖ్యలో మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రయాణమయ్యారు. ఊహించిన దానికన్నా ఎక్కువ స్పందన లభించినది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఎకరాకు రూ.15వేలు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల, తెనాలి

అధిక అకాల వర్షాలతో దెబ్బతిన్న వరి పంటకు ఎకరాకు రూ.15 వేల నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం నాయకుల బృందం డిమాండ్ చేశారు. శుక్రవారం తెనాలి, దుగ్గిరాల మండలంలో వారు పర్యటించారు. తెనాలి ఆఫ్ పేట దగ్గర పారుతున్న నల్ల డ్రైనేజీ కాలువను వెడల్పు చేసి శాశ్వత పరిష్కారం చేయాలని, కౌలు రైతులకే నష్ట పరిహారం చెందేలా క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వివరాలు సేకరించాలని శుక్రవారం దుగ్గిరాల మండలంలోని పెనుమూలి మంచుకులపూడి కొండూరు గ్రామాల్లో రైతు సంఘం ,కౌలు రైతు సంఘం బందం పర్యటించడం జరిగింది. ఈ బృందంలోజిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యార్లగడ్డ బ్రహ్మేశ్వరావు ,ములకా శివ సాంబిరెడ్డి, ఎన్ భావనారాయణ ,అమ్మిరెడ్డి అంజిరెడ్డి, బిక్కి శ్రీనివాసరావు తదితరులున్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు లక్ష ఎకరాల వరకు వెద పద్ధతిలో సాగుచేపట్టరన్నారు. గతంలో విత్తనాలు వేశాక వర్షాభావంతో మొక్కలు దెబ్బతినడంతో మరల తిరిగి రెండోసారి వేయడంతో ఎకరాకు రూ.8నుండి రూ.10వేల వరకు ఖర్చు అయ్యిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కనీసం ఎకరాకు రూ.15వేలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. దీంతో మరల ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటదన్నారు. ఇలాంటి అకాల వర్షాలు, ,వరదలు, తుఫాన్లు వచ్చినప్పుడు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితి వస్తుంది అన్నారు. గత మూడు రోజుల నుంచి వచ్చిన వర్షాలు వలన కొండవీటి వాగు దగ్గర నుంచి మొదలుకొని మిగిలిన అన్ని వాగుల నీరు, మురికి నీరు అన్నీ కూడా కింద స్థాయి మండలాలకు చేరడంతో వేసిన పంటలు పూర్తిగా దెబ్బ తినే పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి ఆఫ్ పేట దగ్గర ఉన్న నల్ల డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా వెడల్పు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాజ నుంచి సంఘం జాగర్లమూడి వరకు కొనసాగుతున్న ఈ కాల్వ కిందకి వెళ్ళిన తర్వాత పూర్తిగా తగ్గిపోవడంతో వరద నీరు ఎదురు తన్ని పంట పొలాల్లోకి పూర్తిగా చేరడం వల్లే ఈ నష్టం సంభవిస్తుందన్నారు. ప్రతి ఏడాది రైతు సంఘం ద్వారా జిల్లా స్థాయి అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం చివరికి నీరు వచ్చిన తర్వాత హడావుడి చేయడం తప్ప ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్లే లోపంగా అర్థమవుతుందన్నారు. ఈ కనీసం ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి శ్వాశత పరిష్కారం చూపేలా చర్యలు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.



తెనాలి, దుగ్గిరాలలో పర్యటించిన రైతుసంఘం నాయకులు



సబ్ కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న తహశీల్దార్

ఉత్తమ అధికారి పురస్కారం అందుకున్న తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ

ప్రజాశక్తి - తెనాలి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ నుంచి వివిధ రంగాలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ఉత్తమ అధికారులుగా ప్రశంసాపత్రాలు అందించారు. దీనిలో భాగంగా తెనాలి తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ ఉత్తమ అధికారిగా ప్రశంసలందుకున్నారు. ఈ నేపథ్యంలో రెడ్ క్రాస్ బఅందం తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ్ చేతులు మీదగా తహశీల్దార్‌కు ప్రశంసాపత్రం అందించి, అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి భానుమతి, ఆ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌ను కార్యాలయ సిబ్బంది పలువురు అభినందించారు.

బలమైన శక్తిగా ఎదుగుదాం : ఎంపీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

శాస్త్ర, సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందడం ద్వారా భారతదేశం సొంతంగా బలమైన దేశంగా రూపుదిద్దు కోవాలని ఎంపీ లావు కష్ణదేవరాయలు ఆకాంక్షించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ పి.అరుణ్ బాబు కలెక్టర్ బంగ్లాలో అధికారులకు ఇచ్చిన తేనీటి విందులో ఎంపీ పాల్గొన్నారు. విద్యార్థులనుంచి మాట్లాడుతూ అన్ని రంగాల్లో స్వయం ప్రతిపత్తి కలిగిన దేశంగా భారతదేశం అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్పీ కంచి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో మురళి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక నర్సరావుపేట రోడ్డులోని డాక్టర్ సాయికృష్ణా మల్టీ స్పెషాలిటీ వైద్యాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ సాయి కృష్ణా తెలిపారు. శిబిరంలో జనరల్ మెడిసిన్, కార్డియాలాజీ, పల్మనా లాజి, ఆర్థో పెడిక్స్, బిపి, షుగర్, థైరాయిడ్, ఇసిజి, 2 డిఎకో రోగాలకు నిపుణులైన వైద్యులచే అధునాతన యంత్ర పరికరాలతో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి పరిసర ప్రాంతాల నుంచి సుమారు 450 మంది ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక వ్యవస్థలో ఆహారం, గాలి కలుషితమవుతున్న నేపథ్యంలో ఆరోగ్య పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని వైద్యపరీక్షలకు హాజరైన పలువురు ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. ముందుగా ఆసుపత్రి ఆవరణలో జాతీయ పతకాన్ని 90 ఏళ్ళ వృద్ధునిచే ఆవిష్కరించారు. కార్యక్రమలో పలువురు వైద్యులు, శాంకేతక బృందం పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి పెద్దపీఠ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మాచర్ల

మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రకు ఎంపికైన ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున 72 మందికి మంజూరు చేయటం సంతోషకరమన్నారు. శుక్రవారం ముస్లిం సోదరులు ఎమ్మెల్యే జూలకంటిని సన్మానించి, స్వీట్స్ తినిపించారు. కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్, షేక్ దస్తగిరి, షేక్ సుభాని సాహెబ్, షేక్ జానీ భాష, సయ్యద్ అన్వర్ భాష, షేక్ నాగూర్‌బాష, షేక్ మొహిద్దిన్, సయ్యద్ ఖాజా, షేక్ జానీ బాబు, షేక్ రసూల్, షేక్ కరిముల్లా, చింతపల్లి ముజ్భర్ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతిపితకు ఘోర అవమానం !

మహాత్ముడి విగ్రహం ధ్వంసం

ప్రజాశక్తి -రొంపిచర్ల


ధ్వంసమైన విగ్రహం

దేశానికి స్వాతంత్ర్యం తీసుకోచ్చిన జాతిపిత మహాత్మా గాంధీకి స్వాతంత్ర్య దినోత్సవం ఎ౦/ఆ ఘోర అవమానం జరిగింది. గాంధిజీ విగ్రహాన్ని కొందరు గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఈ సంఘటన పల్నాడు జిల్లా రొంపి చర్ల మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాల యంలో శుక్రవారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే రొంపిచర్ల మండల ఎఒఇఓ.కార్యాలయ ప్రాంగణంలో కొన్నేళ్ళ కిందట మహాత్మా గాంధీ విగ్రహాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. అయితే గురువారం అర్ధరాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కార్యాలయంలోని గాంధీజీ విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో విగ్రహం రెండుచేతులు విరిగిపోయాయి. విషయం తెలుసుకున్న పలువురు సంఘటన స్థలం వద్దకు చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా ఇదే విష యమై ప్రజాశక్తి రొంపిచర్ల ఎస్ఐ. సిహెచ్.మణికృష్ణను ఫోన్లో సంప్రదించగా విగ్రహం ధ్వంసం విషయం తమ దృష్టికి రాలేదనీ, ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు.

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని పార్క్ సెంటర్, తహశీల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మ నందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా దేశానికి స్వతం త్రం తీసుకొచ్చిన మహానీయుల త్యాగాలను గుర్తు చేసు కుంటూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహశీల్దార్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ వేణు బాబు, ఎంఈవో సురేష్, పాఠశాల హెచ్ఎం ఉషా రాణి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాచర్ల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపిపీ పరిమళ మనీషా జాతీయ జండాను ఆవిష్కరించారు. పరిపాలనాధికారి జెవిఎపి శర్మ, మాచర్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుండాల లక్ష్మి శ్రీనివాసరావు, మాచర్ల మండల సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లలో, మాచర్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో, ప్రభుత్వ వైద్యశాల, స్వామి వివేకానందస్వామి ఆశ్రమం, కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని సుగాలి కాలనీలోని బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వాసవీ క్లబ్ (768) చిలకలూరిపేట ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ అయితా వెంకటప్రసాద్, సెక్రటరీ కొత్తమాసు పూర్ణ చంద్రరావు, ట్రెజరర్ శనగపల్లి వెంకటేశ్వరరావు, వాసవీక్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం, క్లబ్ సభ్యులు పొట్టిసుబ్బారావు, స్కూలు డైరెక్టర్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ సాయికృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కారంపూడి

కారంపూడి మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ వెంక టేశ్వర్లు నాయక్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వాసు, బ్రహ్మనాయుడు స్కూల్‌లో గ్రామసర్పంచ్ సరస్వతి బాలు నాయక్, శ్రీచక్రం సిమెంట్ ఫ్యాక్టరీలో రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. స్వతంత్ర పోరాట యోధులను స్మరించుకున్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ నగేష్, ఎంపిడివో డిప్యూటీ ఎంపిడివో రూపావతి ఆధ్వర్యంలో నిర్వహించగా పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల వద్ద సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల్లలో విద్యార్థులకు ఆటలపోటీలు, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పంచాయితీ కార్యాలయంలో గుడిపూడి సర్పంచ్ రాజుతోపాటు మండల పార్టీ అధ్యక్షులు వై.బ్రహ్మయ్య, టిడిపిజిల్లా కార్యదర్శి ఏ.రమేష్, మార్కెట్‌యార్డ్ మాజీచైర్మన్ బెల్లంకొండ రాంగోపాల్రావు, మాజీ సర్పంచ్ భాష్యం ఆంజనేయులు, డిసి చైర్మన్ వడ్లమూడి అప్పారావు, ఏ.ప్రసాదు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎండిఓ కార్యాలయంలో ఎంపీపీ మీరయ్య, తహశీల్దార్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో, పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయా ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో సంబంధిత అధికారులు జెండాను ఎగరవేశారు.

ప్రజాశక్తి - రాజుపాలెం

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యా లయంలో ఎంపిపి తెలకుట్ల రాజేశ్వరి జాతీయ జెండాను ఎగురవేశారు.తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎన్. సరోజ ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కె.వేణు గోపాల్, స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో చైర్మన్ పెద్దింటి వీరాంజీనేయులు, అనుపాలెం పిఎసిఎస్‌లో సొసైటీ చైర్మన్ తోట నర్సయ్య, కొండమోడు అనాథ శరణార్థుల ఆశ్రమంలో గరికపాటి శంకరరావు, జనసేన మండల పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు తోట నర్సయ్య జెండాను ఎగురవేసి స్వీట్లు పంచారు.


ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆంజనేయులు, అధికారులు

వెయ్యి అడుగుల త్రివర్ణ పతాక ప్రదర్శన

ప్రజాశక్తి - వినుకొండ

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా వినుకొండలో నిర్వహించిన హర్‌ఘర్ తిరంగ ర్యాలీలో చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. నరసరావుపేట రోడ్డులోని తహశీల్దార్ కార్యాలయం నుంచి శివయ్య స్తూపం సెంటర్ వరకు 1000 అడుగుల భారీ జాతీయజెండాతో ర్యాలీ నిర్వహించారు. ఆ ప్రదర్శనను చీఫ్‌విప్ జీవీ జెండా ఊపి ప్రారంభించారు. జాతీయ జెండా చేత పట్టుకుని ర్యాలీలో అధిక సంఖ్యలో అధికారులు, ప్రజలు, విద్యార్థులు, యువత పాల్గొని దేశభక్తిని చాటారు.

ప్రజాశక్తి -రొంపిచర్ల

మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలలు, స్వచ్ఛందసేవా సంస్థల కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి గడ్డం, బాలనాగమ్మ పాల్గొని జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఎంఈఓ బసవేశ్వరరావు, సాక్షర భారత్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి సత్తెనపల్లి టౌన్

స్థానిక వైసీపీ కార్యాలయంలో త్రివర్ణ జాతీయ పతాకాన్ని పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ సుధీర్ భార్గవ్ రెడ్డి ఆవిష్కరించి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక కస్తూర్బా పాఠశాలలో రిటైర్డ్ ప్రభుత్వం ఉద్యోగ సంఘం అధ్యక్షులు జక్కుల లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగించారు. నాయకులు కె.బి.అర్జె ప్రసాద్, పోతులూరయ్య, మ్నల్లేశ్వరావు, సుబ్బారావు, ఎస్. సైదులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కెఎస్ చక్రవర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సత్తెనపల్లి రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద సిఐ సుబ్బారావు, సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ కిరణ్‌కుమార్ జాతీయజెండాను ఎగురవేశారు. సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో చైర్మన్ కోమటినేని శోభారాణి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏడిఏ రవిబాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎండిఓ బండి శ్రీనివాసరెడ్డి, రైల్వేస్టేషన్‌వద్ద స్టేషన్ సూపరిండెంట్ వేణుగోపాల్‌రెడ్డి, పోస్ట్ఆఫీస్ వద్ద పోస్ట్ మాస్టర్ కే. వెంకటేశ్వ రావు, టిడిపి కార్యాలయం వద్ద రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి యెలివేడి రామస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. **ప్రజాశక్తి-సత్తెనపల్లి**

మండలంలోని గుడిపూడి గ్రామం ఎస్టీ కాలనీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఉషోదయ కళా పరిషత్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొ న్న కవి రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి కొంరబండి ఆంథోని జెండాను ఆవిష్కరించారు. మాతంగి సాంబశివరావు, జొన్నలగడ్డ రత్నరాజు, సినీ యాక్టర్ బ్రహ్మానందం మూడవ అన్నగారైన కన్నెగంట్ల శ్రీనివాసాచారి, పిన్నమనేని భానుప్రకాష్, బత్తినేని లక్ష్మయ్య, రవి కిషోర్, ప్రవీణ్, సింగర ప్రసాద్, సరికొండ రమాదేవి, ఆర్.పురుషోత్తం, జి.ఆంజనేయులు, ఏడుకొండలు, శేషయ్య, కె.వెంకటేశ్వర్లు, శిఖాఆదాం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో ఇంచార్జ్ జడ్జి నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆశీర్వాదంపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో వినుకొండ బార్‌అసోసియేషన్ ప్రెసిడెంట్ మీసాల శ్రీనివాసరావు, సెక్రెటరీ పఠాన్‌గౌస్ మొహిద్దిన్ ఖాన్, జాయింట్ సెక్రటరీ శేఖర్‌బాబు, ట్రెజరర్ కం లైబ్రేరియన్ వరగాని శివశంకర్ బాబు, ఏజిపి. ముప్పాళ్ళ జ్ఞానేశ్వర్‌రావు, ఏపిపి దండే వెంకటేశ్వర్లు, నరస రావుపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సీనియర్ ఏపీపీ కల్పనా, సీనియర్, జూనియర్,, మహిళా న్యాయవాదులు, కోర్టుసిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

స్థానిక కొత్తపేటలోని తన కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రభుత్వ చీఫ్‌విప్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనం తరం మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యమని కొనియాడారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

మన స్థానిక యడ్లపాడు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ప్రిన్సిపాల్ సృజన జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ పోపూరి బ్రహ్మానందం పోపూరి వెంకటేశ్వర్లు(చిన్న), ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎ.నళిని, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈదర రాధిక, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎం.ఉమామహేశ్వరరావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో సిఐ డి.వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ ఎస్ గాంధీ బాబు జాతీయజెండాను ఎగురవేశారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేసి సిబ్బందితో కలిసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో అదనపు అడ్మిన్ జె. వి.సంతోష్, అదనపు ఏ ఆర్ ఎస్పీ వి.సత్తిబాబు, అదనపు ఎస్పీ (క్రైమ్) లక్ష్మీపతి ఏ.ఆర్ డిఎస్పీ మహాత్మా గాంధీ రెడ్డి, ఎస్బి సీఐ 1 బి.సురేష్ బాబు, యస్బీ 2 పి.శరత్ బాబు, ఆర్ఐలు ఎస్.కృష్ణ, ఎల్ .గోపీ నాథ్, యం.రాజా, పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

శ్రీరామకష్ణ హైస్కూల్‌లో జాతీయ జండాను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం తెచ్చిన స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతన్న అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు హాజరయ్యారు. కార్యక్రమంలో తహశీల్దార్ మధుబాబు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్కూలు ప్రైవేటు పాఠశాలలులో జాతీయ జెండాను ఎగరవేశారు అతిథులు మాట్లాడుతూ పలువురు సమర యోధుల త్యాగాలను మహాత్మాగాంధీ చరిత్రను భావితరాలకు తెలియజేయాలని సూచించారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

పర్యాటక కేంద్రమైన లాంచీస్టేషన్‌లో యూనిట్ మేనేజర్ వినయతుల్లా జెండాను ఆవిష్కరించారు. సచివాలయంలో విజయపురి సౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, ఫిల్టర్ హౌస్‌లో డిఈ స్వరూప రాణి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్ పాత్లావత్ రాంచంద్ నాయక్, హరిత రిసార్ట్స్‌లో మస్తాన్ రావు, ఏపీఆర్ డిసిలో ప్రిన్సిపాల్ నయీమ్‌భాను, ఎపీఆర్ జేసీలో ప్రిన్సిపాల్ సరోజిని ,సోషల్ వెల్ఫేర్‌లో ప్రిన్సిపాల్ వాణి, పిటిజి పాఠశాలలో ప్రిన్సిపాల్ మురళి శ్రీనివాస్, క్యాంపు-1 పాఠశాలలో హెచ్ ఎం మల్లికార్జునరావు, క్యాంపు-2లో హెచ్ఎం పాల్‌రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏ.కోటయ్య, ఎం. అప్పలరాజు, బి. చంద్రశేఖర్, రాంచంద్, కట్టారాజు, ఘంటా ధనుంజయ రావు, పవన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో స్వరూపరాణి జెండా ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎస్.చంద్రశేఖర్ రెవెన్యూ సిబ్బంది సాతులూరు జడ్పీ పాఠశాలలో బండారుపల్లి సత్యనారాయణ అమీన్ సాయిపాలెం గ్రామం పాఠశాలలో గుర్రం పూర్ణచందర్రావు నాదెండ్ల జడ్పీ హైస్కూల్‌లో ఎంపీపీ తలతోటి రాణి. నల్లమోతు హరిబాబు, సిఐటియు నాయకులు చాగంటి అమరమ్మ, చందవరం తూబాడు, కనపర్రు గణపవరం గ్రామ సచివాలయం వద్ద జెండా ఆవిష్కరించారు.

నష్టపరిహారానికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పెదకూరపాడు

ముంపుకు గురైన పంట పొలాలకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తానని పెదకూరపాడు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పరస, ఖమ్మంపాడు గ్రామాల వద్ద ముంపుకు గురైన పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి ఎకరాకి పరిహారం అందిస్తామన్నారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, నాయకులు భాష్యం ఆంజనేయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





మంగళగిరి ఎస్‌ఎల్‌ఎం చైతన్య హైస్కూల్‌లో జెండాను ఆవిష్కరించిన రిటైర్డ్ హెచ్‌ఎం కాశీ రావు, జెండా ఎగుర వేసిన ఎయిమ్స్ ఆటోవర్కర్క్ యూనియన్ నాయకులు, పొన్నూరులో జెండా విష్కరిస్తున్న వడ్రంగి సంఘ నేతలు

వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో వాడవాడలా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జాతీయ జెండా రెపరెపలాడింది. కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కార్పొరేషన్ కమిషనర్ ఆలిం భాష ఆవిష్కరించారు. ఎస్ ఎల్ ఎం చైతన్య హైస్కూల్‌లో జాతీయ జెండాను రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జె.కాశీరావు ఆవిష్కరించారు. మంగళగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జెండాను యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చందు, మంగళగిరి పట్టణంలో గల వీవర్స్ కాలనీలో గల హైస్కూల్లో స్కూల్ చైర్మన్ వంగర హనుమాన్ ఆవిష్కరించారు. జనసేన కేంద్ర కార్యాలయంలో శాసనమండలి విప్ పి.హరిప్రసాద్ ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇన్‌చార్జి షేక్ సలీం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. పాత మంగళగిరిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎడ్యుకేషనల్ సొసైటీ వద్ద జాతీయ జెండాను సీనియర్ జర్నలిస్టు సింహాద్రి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. అదేవిధంగా వైయస్సార్ సిపి కార్యాలయం, బిజెపి, సిపిఐ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

ఎయిమ్స్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో

మంగళగిరి ఎయిమ్స్ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ఆటో స్టాండ్ వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని యూనియన్ గౌరవాధ్యక్షులు వి.వి.జవహర్‌లాల్ ఆవిష్కరించారు.

గ్రంథాలయంలో..

స్థానిక శాఖ గ్రంథాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రంథాలయాధికారి ఎన్. ఆరోగ్యం, డీఎస్డీ గవర్నమెంట్ స్కూల్ రిటైర్డ్ హెచ్‌ఎం ఎస్.జగజీవన్‌రావు జెండా ఆవిష్కరించారు.

మంగళగిరి ఎయిమ్స్‌లో...

మంగళగిరి ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎయిమ్స్ కార్యనిర్వాహక డైరెక్టర్ ప్రొఫెసర్ (డాక్టర్) అహంతెం సాంటా సింగ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పొన్నూరులో..

ప్రజాశక్తి - పొన్నూరు

స్థానిక వడ్రంగి పనివారల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జండా ఆవిష్కరన జరిగింది. సంఘ అధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గల గాంధీ గుడి వద్ద ఏపీయుడబ్ల్యూజె అధ్యక్షుడు ఎం.డి. ఎం. షరీఫ్ జెండా ఆవిష్కరణ చేశారు.

పోస్టల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ..

పోస్టల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.పోస్ట్‌మాస్టర్ వి.నరసమ్మ , షేక్ నాగూర్ ఎండి గౌస్ షేక్ నిసార్ అహ్మద్, పి అజయ్ కుమార్, పొన్నూరు పోస్టల్ ఫ్యామిలీ తదితరులు పాల్గొన్నారు.

అవ్వారు బుర్రయ్య సత్రంలో...

ధర్మాదాయ శాఖ అవ్వారు బుర్రయ సత్రం వారి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈవో కావూరి శ్రీనివాసరావు గాంధీ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వారు ఆదెమ్మ సత్రం ఫౌండర్ ట్రస్టీ అవ్వారు వెంకటేశ్వరరావు , ఆర్యవైశ్య మహాసభ జనరల్ సెక్రెటరీ బాపనపల్లి ప్రభాకర్ రావు, వారు వంశీకులు సురేంద్ర రామకృష్ణ పాల్గొన్నారు.

కొల్లిపర మండలంలో..

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపర మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు గనంగా జరిగాయి. కొల్లిపర పోలీస్ స్టేషన్లో ఎస్సై కోటేశ్వరరావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి.సిద్ధార్థ, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ ముక్కు ఆదినారాయణ రెడ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భీమవరం పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు.

దుగ్గిరాల మండలంలో..

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల వ్యాప్తంగా అన్ని గ్రామంల్లో ప్రభుత్వ కార్యాలయాలుపై జాతీయ జెండాను ఎగరవేశారు. వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్లో చైర్మన్ ఉన్నం ఝాన్సీ, తహశీల్దార్ కార్యాలయంలో ఐ.సునీత, ఎంపీడీవో కార్యాలయంలో ఎ.శ్రీనివాసరావు జాతీయ జెండాలను ఎగుర వేశారు. సచివాలయం వద్ద సర్పంచ్ బాణావతి ఖుషి భాయ్ జెండాను ఎగరవేశారు. సెక్రెటరీ వివేకానంద, నాయకులు బాణావత్ వెంకటేశ్వరనాయక్ పాల్గొన్నారు.

పెదకాకాని మండలంలో..

ప్రజాశక్తి - పెదకాకాని

మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ పి.కృష్ణ, ఉప ఎంపీపీ కామినేని శ్రీనివాసరావు, ఎస్సై మీరజ్ వారి కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. నంబూరులోని వివా మరియు వివిఐటి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పెదకాకాని ఉన్నత పాఠశాలలో 1988-89 పూర్వ విద్యార్థుల సంఘం ఈ సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఉప్పలపాడు సిద్ధార్థ పబ్లిక్ స్కూల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో పంచాయతీ అధికారులు సర్పంచులు జాతీయ జెండా ఆవిష్కరించి దేశభక్తిని చాటారు.

సిబార్ కళాశాలలో...

తక్కెళ్ళపాడు గ్రామంలోని సిబార్ దంత వైద్య కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ డీన్ డాక్టర్ రంజిత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

చేబ్రోలు మండలంలో..

ప్రజాశక్తి - చేబ్రోలు

మండల వ్యాప్తంగా అన్ని మండల గ్రామ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు, తెదేపా మండల పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ కొక్కిలిగడ్డ సాహితీ కిరణ్ మాట్లాడారు. పలువురు అధికారులు, వక్తలు స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపుతూ మాట్లాడారు. మండల వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమాలలో పార్టీల నాయకులు , మండల గ్రామస్థాయి అధికారులు ప్రజలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఫిరంగిపురం

స్థానిక తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ ప్రసాద్‌రావు, ఎస్ఐ పి.సురేష్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎండిఓ కే.సమతా వాణి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొన్నారన్నారు.





కొల్లిపరలో జెండా వందనం చేస్తున్న ఎస్ఐ కోటేశ్వరరావు, వివా, వివిఐటిలో జెండా వందం చేస్తున్న వైస్ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, జెండా ఆవిష్కరిస్తున్న తాడికొండ ఎండిఓ కే.సమతా వాణి

అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసిన మహోన్నత వ్యక్తి రమాకాంతారావు

ప్రజాశక్తి - మంగళగిరి

అన్ని వర్గాల ప్రజలకు తన సేవల ద్వారా ప్రజల మన్ననలు పొందిన నేత మాజీ ఎమ్మెల్సీ దామర్ల రమాకాంతరావు అని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. శుక్రవారం మంగళగిరి పోలేరమ్మ గుడి వద్దనున్న సంఘం కార్యాలయంలో దామర్ల రమాకాంతరావు 111వ జయంతి ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధనుంజయరావు మాట్లాడుతూ.. చేనేత ప్రజల ఉద్ధరణ కోసం రమాకాంతరావు గారు 70 ఏళ్ల క్రితం మంగళగిరిలో 100 ఇళ్లతో కూడిన చేనేత కాలనీ నిర్మాణం చేసి తన సేవా నెరతిని తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహుత్తమ సంఘం కార్యదర్శి దామర్ల కుబేర స్వామి, కోశాధికారి గంజి రవీంద్రనాథ్, సహాయ కార్యదర్శి మునగపాటి వెంకటేశ్వర రావు, వంగర లక్ష్మయ్య, బిక్షరావు, త్రిమూర్తులు, సందుపట్ల భూపతి, శివాజీ, పూర్ణ, బిట్రా భాస్కరరావు పాల్గొన్నారు.



రమాకాంతారావు చిత్రపటానికి పూలమా ల నివాళులర్పిస్తున్న పద్మశాలీయ సంఘ నాయకులు



రైతులతో కలిసి ఆయన ఓదార్పు సహపంక్తి భోజనం కార్యక్రమంలో పాల్గొన్న అంబటి మురళీకృష్ణ

నీట మునిగిన పొలాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి : అంబటి మురళీకృష్ణ

ప్రజాశక్తి - పొన్నూరు

వర్షానికి నీట మునిగిన పొలాలను వైఎస్ఆర్‌సిపి పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని చిన్న ఇటికంపాడులో నీట మునిగిన వందలాది ఎకరాలు. కన్నీటి పర్యంతమైన రైతులతో కలిసి ఆయన ఓదార్పు సహపంక్తి భోజనం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతుల కన్నీటి బాధలను ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..



మంత్రి చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న సూపరింటెండెంట్

ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్‌కు ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ వి.చంద్రమోహన్‌కు 2025 సంవత్సరానికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా గుంటూరులో జరిగిన కార్యక్రమంలో ఈ ప్రతిభా పురస్కారం, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

మాజీ ఎంపీ లాల్ జాన్ బాషా వర్ధంతి

ప్రజాశక్తి - మంగళగిరి

టీడీపీ పొలిట్ బ్యూరో మాజీ సభ్యుడు, స్వర్గీయ లాల్ జాన్ బాషా 12వ వర్ధంతి కార్యక్రమంను మంగళగిరి పట్టణ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. టిడిపి మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో లాల్ జాన్ బాషా చిత్ర పటానికి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని మాట్లాడుతూ లాల్ జాన్ బాషా కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఆప్యాయంగా పలుకరించే వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దామర్ల రాజు, షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్, వాసా పద్మ, గుత్తికొండ ధనుంజయ రావు, బట్టు చిదానంద శాస్త్రి, పినపాటి జీవన్,మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ శ్రేష్టి, షేక్ హుస్సేన్, షేక్ సుభాని, షేక్ ఫిరోజ్, రంగిశెట్టి నరేంద్ర (బాబీ), పల్నాటి నాగేశ్వరరావు, పేరం ఏడుకొండలు, వింజమూరి చంద్రశేఖర్, జంజనం వెంకట సుబ్బారావు, ఎడ్లూరి కోటేశ్వరరావు, కంకణాల శివ, నల్లగొర్ల శివరామకృష్ణ, చింత వెంకటేశ్వరరావు, పానుగంటి చిన్నరావు, షేక్ బాజి, ఖాన్, రంగిశెట్టి పెద్దబ్బాయ్, తుమ్మల అనురాగ్, షేక్ వలి, సయ్యద్ ఖలీల్, షేక్ చిన నాగుల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



జిల్లా కోర్టులో...

జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికళ్యాణ చక్రవర్తి పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న బార్ అసోసియేషన్ భవనం వద్ద బార్ అధ్యక్షులు శివసూర్యనారాయణ, జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



నగరపాలక సంస్థ కార్యాలయంలో..

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, జిన్నాటవర్ వద్ద, ఎన్‌టిఆర్ మున్సిపల్ స్టేడియంలో జరిగిన వేడుకలలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి జాతీయ జెండాను నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ఎగురవేశారు. అనంతరం హిమని సెంటర్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్‌టిఆర్ స్టేడియంలో ఎన్‌సిసి విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. విధులలో ప్రతిభ చూపిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను అందించారు.కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసన్‌బాషా, డిప్యూటీ మేయర్ షేక్.సజీల, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

భాష్యం విద్యా సంస్థల్లో..



గుంటూరు నగరంలోని భాష్యం విద్యాసంస్థలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెయిన్ క్యాంపస్‌లో ముచ్చర్ల జెండాను రామకృష్ణ ఎగురవేశారు. భాష్యం బ్లూమ్స్ విబిసి క్యాంపస్‌లో డాక్టర్ నర్రా స్వాతి, సుశ్రుత క్యాంపస్‌లో డాక్టర్ ఎన్.శేషయ్య జాతీయ జెండాలు ఎగురవేశారు. కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఏఓ ఆచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో..



స్థానిక గుజ్జన గుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో సాంకేతిక విద్య జాయింట్ డైరెక్టర్ వెలగా పద్మారావు, సెక్రెటరీ ఇన్‌చార్జి పి.రాజశేఖర్, ప్రిన్సిపాల్ జాస్తి ఉషారాణి, సాంకేతిక విద్య రాష్ట్ర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జెండా వందనం అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కాలేజీలో నూతనంగా ఏర్పాటు చేసిన గేట్‌ను జేడీ ప్రారంభించారు. గేట్ నిర్మాణానికి రూ.3 లక్షలు అందించిన కళాశాల ఇసిఇ విభాగం అధ్యాపకురాలు కె.శ్రీవల్లి ఆమె తండ్రి జ్ఞాపకార్థం అందించారని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎసిఎంఇఏ స్కూల్లో..



పొత్తూరులోని ఎసి ఎంఇ స్కూల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సాగంధ్‌కృష్ణ నందమూరి జాతీయ జెండాను ఎగురవేశారు. ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు.

కిట్స్, కిట్స్ అక్షర్‌లో..



వింజనంపాడులోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజి, యనమదలలోని కిట్స్ అక్షర్‌లో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ స్వాతంత్రోద్యమ వీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఎన్‌సిసి క్యాడెట్లు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు పాల్గొన్నారు. కిట్స్ అక్షర్‌లో నిర్వహించిన వేడుకలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకోటయ్య పాల్గొన్నారు.

సాయి ఆదిత్య స్కూల్లో..



ఇన్నర్ రింగు రోడ్డులోని సాయి ఆదిత్య స్కూల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్కూల్ డైరెక్టర్ మోదెపల్లి రవీంద్రబాబు జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులు జాతీయ నాయకుల వస్త్రధారణతో ఆకట్టు కున్నారు. దేశభక్తి గేయాలు ఆలపించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సూరె మోహనరావు, ప్రిన్సిపాల్ సుజాత, వైస్ ప్రిన్సిపాల్ సీతామహలక్ష్మి, ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

శ్రీమేధాలో...



స్థానిక కొత్తపేటలోని శ్రీమేధ విద్యా సంస్థల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ ంలో విద్యా సంస్థల డైరెక్టర్ అన్నా నంద కిషోర్ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు దేశభక్తి గేయాలు ఆలపించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

అభ్యుదయ డిగ్రీ కాలేజీలో..



స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళా డిగ్రీ కాలేజీలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కళాశాల డైరెక్టర్ బిఎస్ఆర్‌కె ప్రసాద్ జాతీయ జెండా ఎగురవేశారు. అధ్యాపక, విద్యార్థుల బృందం కార్యక్రమంలో పాల్గొని జాతీయ గీతం ఆలపించారు.

కళ్లం ఇంజినీరింగ్ కాలేజీలో..



కళ్లం ఇంజినీరింగ్ కాలేజీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఎస్.బి రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాటూరి పబ్లిక్ స్కూల్లో..

గుంటూరు రూరల్, లాల్‌పురంలోని కాటూరి పబ్లిక్ స్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని స్కూల్ డైరెక్టర్ కాటూరి వెంకటేశ్వరరావు ఎగరవేసి, ప్రసంగించారు.



చలపతి కాలేజీలో..



లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో విద్యాసంస్థల అధినేత వై.వి. ఆంజనేయులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎపిఎన్‌జిఒ హోంలో..



స్థానిక ఎపి ఎన్‌జిజిఒ హోంలో 79వ స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలలో సంఘం జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. నగర అధ్యక్షులు ఎస్.పి.ఎస్.సూరి అధ్యక్షతన జరిగిన సభలో ఘంటసాల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.నాగూర్‌షరీఫ్, పాల్గొని ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారాహి డెంటల్ కేర్ వారి సహకారంతో ఉచిత డెంటల్ క్యాంప్, వాసన్ ఐకేర్ హాస్పిటల్ సహకారంతో ఐ క్యాంప్ నిర్వహిం చారు. కార్యక్రమంలో జిల్లా, నగర నాయకులు పాల్గొన్నారు.



విజ్ఞాన్ యూనివర్సిటీలో..

వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు యుద్ధాల్లో వీరమరణం పొందిన సైనికులకు ఏర్పాటు చేసిన స్థూపానికి నివాళి అర్పించారు. జాతీయ జెండాతో క్యాంపస్‌లో నిర్వహించిన ర్యాలీ, ఎన్‌సిసి క్యాడెట్ల కవాతు ఆకట్టుకుంది. కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ విజయరాము, వర్సిటీ అడ్వైజర్ మాజీ డీజీపి మాలకొండయ్య, ఫార్మసీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు, లారా కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ జెసిలో..




ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన వేడు కలలో ఎపి ట్రాన్స్‌కో గుంటూరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చిలుకూరి వాసు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిం చారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జె.మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని, సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



కన్న స్కూల్లో..

స్థానిక రైలుపేటలోని కన్న హైస్కూల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వాణిజ్య పన్నుల శాఖ విశ్రాంత డిప్యూటీ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల దేశభక్తి గేయాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



హిందూ ఫార్మసీలో...

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ న్యూరాలజి ప్రొఫెసర్ అండ్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఎస్.కుమారవేలు పాల్గొని జాతీయజెండా ఎగురవేశారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదన రావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ.ప్రత్యూష తదితరులు ప్రసంగించారు.

సుమేధ హైస్కూల్లో..



స్థానిక ఎన్‌జిజివోస్ కాలనీలోని సుమేధా హైస్కూల్లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎన్జీవో నాయకులు సబ్బా జనార్దన్‌రావు గత సంవత్సరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. స్కూల్ హెచ్‌ఎం రాంబాబు పాల్గొన్నారు.

గీతాంజలి హైస్కూల్లో.. : స్థానిక రామిరెడ్డి నగర్‌లోని గీతాంజలి హైస్కూల్లో నిర్వహిం చిన వేడుకలలో స్కూల్ డైరెక్టర్ షేక్. హుస్సేన్ మస్తాన్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ షేక్. షంషాద్ భాను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిజెపిఎస్ కాలేజీలో.. : స్థానిక టిజెపిఎస్ కాలేజీలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కళాశాల సెక్రెటరీ, కరస్పాండంట్ కె.వి.బ్రహ్మం ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. 79 అడుగుల జాతీయ పతాక ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బివిహెచ్ కామేశ్వరశాస్త్రి, ట్రెజరర్ కష్ణానంద్, సభ్యులు రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.భానుమూర్తి పాల్గొన్నారు.

జైన్ హైస్కూల్‌లో.. : సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ మున్ను ప్రసంగించారు. విద్యార్థులు జాతీయ నాయకులు వస్త్రధారణలో ఆకట్టుకున్నారు. వేడుకల్లో హెచ్‌ఎం కనకదుర్గ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

కెఎల్‌పి స్కూల్.. : స్థానిక జెకెసి కాలేజీ రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి స్కూల్లో నిర్వహించిన వేడుకలలో సీనియర్ రేడియాలజిస్ట్ డాక్టర్ నల్లూరి వెంకటకృష్ణప్రసాద్, పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ శైలజ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థుల గేయాలు, నాటికలు, నృత్యాలు, జాతీయ నాయకుల వస్త్రధారణ ఆకట్టు కున్నాయి.

సెయింట్ ఆన్స్‌లో..: స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రెవరెండ్ డాక్టర్ సిస్టర్ టి. సంధ్య అధ్యక్షత వహించి, జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థినులు దేశభక్తి గేయాలు ఆలపించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాపూజీ కమిటీ ఆధ్వర్యంలో..: స్థానిక సంగడిగుంటలోని బాపూజీ కమిటీ ఆధ్వర్యంలో తెలుగు, ఇంగ్లీషు మీడియం పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కమిటీ అధ్యక్షులు సాధు శివశంకర్ పతాక ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో బాపూజీ కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణప్రభు, వైస్ ప్రెసిడెంట్ పచ్చిపులుసు రాఘవరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. (ప్రజాశక్తి-గుంటూరు)